

సింగరేణి సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిఎండి శ్రీధర్ (వార్త మెయిన్‌లో)




మనం

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం | 03 | ఆగస్టు | 2023 | పేజీలు : 8


# గూడెంలో విచిత్ర పరిస్థితి



- నియోజకవర్గానికి ఇంకా రాని జలగం
- సుప్రీంకోర్టుకు వెళ్లే ప్రయత్నాల్లో వనమా
- నేడు శాసనసభకు వెళ్లేదెవరో..?
- ఇప్పటివరకు తేల్చని అధికారులు



రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ ఏ నియోజకవర్గంలోనైనా ఎమ్మెల్యే పాలనలో నియోజకవర్గ పరిపాలన నడుస్తూ ఉంటుంది. కానీ గత కొద్దిరోజులుగా కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే లేని నియోజకవర్గంగా చిత్రమైన పరిస్థితి నెలకొంది. కోర్టు తీర్పు నేపథ్యంలో వనమా అనర్హుడయ్యారు. ఇంకా నియోజకవర్గానికి జలగం వెంకట్రావ్ చేరుకోలేదు. నేటి నుండి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కా నున్నాయి. వీటికి ఇద్దరిలో ఎవరు వెళ్తారనేది సందిగ్ధంగా ఉంది.

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 2 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం నియోజకవర్గ ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావుపై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేసింది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందిన వనమా వెంకటేశ్వరరావు తాను ఎన్నికల కమీషన్ కు సమర్పించిన అఫిడవిట్ లో తప్పుడు సమాచారం సమర్పించారని, ఈ కారణంగా వనమాను అనర్హుడిగా ప్రకటించాలని, 2018 ఎన్నికల్లో వనమాపై టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి రెండవ స్థానంలో నిలిచి 4,139 ఓట్ల తేడాతో ఓడిపోయిన మాజీ ఎంఎల్ఏ జలగం వెంకటరావు 2019లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రెండేళ్ళ పాటు కరోనా ప్రభావంతో కోర్టులు పాక్షికంగా పనిచేసిన సందర్భం, ఇతరత్రా కారణాలతో ఈ కేసు సుదీర్ఘకాలంగా నడిచి చివరకు గత నెల 25 న వనమాను అనర్హుడిగా ప్రకటిస్తూ, 5 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ, హైకోర్టు తన తీర్పు వెలువరించింది. కాగా కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించిన వనమా టిఆర్ఎస్ లో చేరి బిఆర్ఎస్ ఎంఎల్ఏగా కొనసాగారు.ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ లో తప్పుడు వివరాలు సమర్పించారని, తనపై వేసిన పిటిషన్ ను డిస్మిస్ చేయాలని వనమా హైకోర్టును ఆశ్రయించారు. కానీ అప్పటి న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్ రెడ్డి వనమా అభ్యర్థినతో ఏకీభవించలేదు. దీంతో ఈ వ్యవహారం సుప్రీం వరకు వెళ్ళింది. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ 2021 నవంబర్ లో కేసును విచారించి, ఈ కేసు విషయమై తెలంగాణా హైకోర్టునే ఆశ్రయించాలని ఆదేశించడంతో, తిరిగి ఈ కేసు తెలంగాణ హైకోర్టులో విచారణకు వచ్చింది. చివరకు మంగళవారం వెలువరించిన తీర్పులో 2018 ఎన్నికలలో వనమా చేతిలో ఓటమి చవిచూసి రెండవ స్థానంలో నిలిచిన కొత్తగూడెం మాజీ ఎంఎల్ఏ జలగం వెంకటరావును 2018 నుండి ఎంఎల్ఏగా పరిగణించాలని, తీర్పు వెలువడిన సమయం నుండి వనమా ఎంఎల్ఏ గా అనర్హుడని స్పష్టం చేసింది.హైకోర్టు తీర్పు వెలువడిన అనంతరం జరిగిన పరిణామాలలో అదే తీర్పుపై స్టే ఇవ్వాలని కోరుతూ తిరిగి కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హైకోర్టును ఆశ్రయించారు, కానీ హైకోర్టు ఈ అభ్యర్థనను కూడా తిరస్కరించింది. ఇదిలా ఉండగా తనను 2018 నుండి ఎమ్మెల్యేగా పరిగణించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రతులను కొత్తగూడెం 2లో..

భారీ వర్షాలు వరదల నష్టాన్ని పరిశీలించేందుకు

## త్వరలో జిల్లాలో కేంద్ర కమిటి పర్యటన

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల - అధికారులతో సమీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 2 (మనంప్రతినిధి) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు వల్ల దెబ్బతిన్న నష్టాన్ని పరిశీలించేందుకు జిల్లాలో కేంద్ర కమిటి పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో కేంద్ర కమిటి పర్యటనపై రెవిన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, ఆర్ అండ్ బి, మిషన్ బగీరథ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కమిటి పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. మండలం, క్లస్టర్ వారిగా జరిగిన నష్టాలపై వ్యవసాయ, ఉద్యాన, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, విద్యుత్, మిషన్ బగీరథ తదితర అధికారులు సమగ్ర నివేదికలతో హాజరు కావాలని చెప్పారు. జరిగిన నష్టాలు గణన సందర్భంగా అధికారులు తప్పక ప్రభుత్వ మార్గ దర్శకాలు, నిబంధనలననుసరించి ఎలాంటి పక్షపాతాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎంతో పకడ్బందిగా నివేదికలు తయారు చేయాలని చెప్పారు. దెబ్బ తిన్న పంటలపై విస్తీర్ణం, సర్వే నంబర్ వారిగా సమగ్రమైన




నివేదికలు తయారు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పిఓ ప్రతీకై జైన్, అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్డిఓ మధుసూదన్ జు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వరరెడ్డి, డిపిఓ రమాకాంత్, పశుసంవర్ధక శాఖ డిడి పురందర్, వ్యయసాయ శాఖ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి మరియన్న, ఆర్ అండ్ బి భీమ్లా, పిఆర్ ఈఈ మంగ్యా, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ తానాజి, మిషన్ బగీరథ ఈ ఈ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులే కీలకం

### శిక్షణా శిబిరంలో కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, ఆగస్టు 2(మనం బ్యూరో) :** ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులకు కలెక్టర్ మొదటి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా సెక్టార్ అధికారుల నియామకం చేసి, వారికి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. సెక్టార్ అధికారులు రిటర్నింగ్ అధికారులకు కేటాయించబడతారన్నారు. సెక్టార్ అధికారులు, రిటర్నింగ్ అధికారికి క్షేత్ర స్థాయిలో కళ్ళు, చెవుల వాటి వారన్నారు. ఒక్కో రిటర్నింగ్ అధికారి క్రింద 20 నుండి 30 సెక్టార్లు వుంటాయని, ఒక్కో సెక్టార్ అధికారికి 10 నుండి 20 పోలింగ్ కేంద్రాల పరిధి ఉంటుందని అన్నారు. సెక్టార్ అధికారులకు ఎన్నికల సమయంలో మెజిస్టీరియల్ అధికారాలు ఇస్తారన్నారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ 2లో..

## ఉపాధ్యాయులకు 2 రోజుల శిక్షణా తరగతులు : ఎంఇఒ

**ఇల్లందు, ఆగస్టు 02 (మనం న్యూస్):** ఇల్లందు మండల పరిధిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రాథమిక పాఠశాల లో 1 నుండి 5 వ తరగతి వరకు తెలుగు బోధించే ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణా తరగతులను ఎంఇఒ పి.



శ్రీనివాసరావు ప్రారంభించారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను పిల్లలదాకా తీసుకువెల్లాలని తగిన సామర్థ్యాలను సాధించుటకు కృషి చేయాలని కోరారు. ప్రతి రోజు సమయపాలన పాటిస్తూ శిక్షణకు సహకరించాలని కోరారు. ప్రతీ పాఠశాలకు తరగతికి మూడు చొప్పున 15 మాడ్యూల్స్ ను పంపిణీ చేసారు. పిల్లలకు వర్క్ బుక్స్ పంపిణీ చేస్తున్నామని వారు తెలిపారు.ఈ శిక్షణా తరగతులకు రిసోర్స్ పర్సన్స్ గా రాందాసు, శ్రీను వ్యవహరించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ టివిఆర్ యన్ స్వామి , కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు పాల్గొన్నారు. మొత్తం 64 మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సిఆర్పీలు రవి , శేఖర్ , ఆనంద్ సురేష్ తదితరులు తెలుగు సబ్జెక్టు పై శిక్షణకు హాజరైనారు.

## మండలంలో ప్రారంభమైన తొలి మెట్టు శిక్షణ తరగతులు...

**కరకగూడెం, ఆగస్టు 2 (మనం న్యూస్):** కరకగూడెం మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులకు ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరకగూడెంలో ఎస్ ఎల్ ఎన్ ట్రైనింగ్ మండల



స్థాయి కార్యక్రమాన్ని నోడల్ అధికారి మంజుల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యల హాజరు కావాలని ఆమె కోరారు. బుధవారం నుండి మంగళవారం వరకు జరిగే శిక్షణ తరగతులు పిల్లలలో సులభతరమైన విద్యా విధానాన్ని విద్యార్థులకు అందించాలని ఆమె కోరారు. చిన్నతనం నుండే పిల్లలకు జ్ఞాపక శక్తితో పాటు తరగతులపై అవగాహన కలిగి ఉండాలని ఉపాధ్యాయులు పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించాలని అనుకోరారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ మోహన్ రావు, ఉపాధ్యాయులు, తెలుగు ఇంగ్లీష్ మాథ్స్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకి ఎంతో లాభకరం....

### ఐసీడీసీ సూపర్వైజర్ గంగాజలం....

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 02 ( మనం న్యూస్ ):** మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామ పంచాయతీలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం లో భాగంగా పుట్టిన బిడ్డకు తల్లిపాలు ప్రాముఖ్యతను, తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల నష్టాలను, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాజలం ఆధ్వర్యంలో ఇంటింటికి తెలియజేస్తూ కార్యక్రమం



నిర్వహించడమైనది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రపంచంలో తల్లికి మించిన దైవం లేదని, తల్లి యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ముఖ్యంగా తల్లిపాలు వల్ల బిడ్డకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఇవ్వవచ్చని, అలాగే తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల నష్టాలను కూడా అబ్బుగూడెం గ్రామంలో గడపగడప కార్యక్రమాన్ని తల్లులకు తెలియజేస్తూ వివరించడమైనది. ఈ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐదుగురు తల్లులకు సీమంతాలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కే ప్రమీల, ఎంపీటీసీ వెంకటలక్ష్మి,గ్రామస్తులు కొత్తూరు వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు జయ, లక్ష్మి, అంగన్వాడి ఆయాలు వరలక్ష్మి, సుభద్ర, నాగసుధ, ఆశాలు నాగేంద్ర,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**వైరా రూరల్, ఆగష్టు 2(మనం న్యూస్) :** వైరా పశు వైద్యశాల పరిధిలోని బ్రాహ్మణ పల్లి, వైరా లోని తెల్ల



పశువులకు, నల్ల పశువులకు బుధవారం గాలి కుంటూ టీకాలు వేసి, నట్టల నివారణ మందులు ఇచ్చినట్లు మండల పశువైద్యాధికారి ఎం రాకేష్ కుమార్ తెలిపారు. 21 తెల్ల పశువులకు, 440 నల్ల పశువులకు వేసి నట్టల నివారణ మందులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేతవో సురేష్, రామారావు, రామలింగేశ్వర స్వామి, ఎల్ ఎస్ ఏ రాము, వి ఏ ప్రకాష్ బాబు, ఓ ఎస్ రామకుమారి, ఓఎస్ రాకేష్, ఓఎస్ ప్రసాదు, గోపాల్ మిత్రులు బి కృష్ణ, శేషగిరి, ప్రభాకర్, నరేష్, వెంకయ్య, సమ్మడు పాల్గొన్నారు.



## తల్లి పాలు పిల్లలకు అమృతం

### కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్

**ఖమ్మం కార్పొరేషన్, ఆగష్టు 2(మనం న్యూస్) :** పిల్లలకు తల్లిపాలు అమృతమని 52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్ పేర్కొన్నారు. యన్.ఎస్.టి. రోడ్ లోని అంగన్ వాడి సెంటర్లో ఏర్పాటు చేసిన రొటీన్ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్ హాజరై తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మాతృమూర్తులనుద్దేశించి మాట్లాడారు. 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలను నిర్వహిస్తున్న సందర్భంగా ప్రసవం అయిన తల్లులు పుట్టిన పిల్లలకు గంటలోపు వెంటనే ముర్రుపాలు తాగించాలని, 6 నెలల వరకు కేవలం తల్లి పాలనే ఇవ్వాలని సూచించారు. తల్లి పాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా వుండి చురుకుగా ఉంటారని, తల్లి పాలవలన పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి వ్యాధులు, ఇన్ఫెక్షన్లు కూడా రావని అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా పాఠశాలలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, అంగన్వాడి కేంద్రాల్లో 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు ఏ.ఎన్.ఎం.ల ఆధ్వర్యంలో వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, అంగన్వాడి సూపర్వైజర్ సుధా భవాని , ఏ.ఎన్.ఎం. హేమలత, అంగన్వాడి టీచర్స్ జి.దుర్గ, ఉమ, సుమమాల, రజియా, ఆశ కార్యకర్తల కె. నాగలక్ష్మి, జి. యూనీస్ , ఆర్.పి. బి.మమత తదితరులు పాల్గొన్నారు.

## 'గూడెం'లో విచిత్ర పరిస్థితి

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు అసెంబ్లీ కార్యదర్శి ఎన్నికల సంఘానికి సమర్పించారు. తెలంగాణ హైకోర్టు మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ బి ఫామ్ తో ఎమ్మెల్యేగా పోటీ చేసి, హైకోర్టు తీర్పు ప్రకారం 2018 నుండి ఎమ్మెల్యేగా పరిగణింపబడుతున్న జలగం వెంకటరావుకు అనుకూలంగా ఇచ్చిన తీర్పు విషయంలో ప్రభుత్వ యంత్రాంగం ఇంతవరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే లేని నియోజకవర్గం గా చిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. మరోపక్క వనమా వెంకటేశ్వరరావు తనకు వ్యతిరేకంగా వచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు తీవ్రమైన ప్రయత్నాలు సాగిస్తున్నారు. హైకోర్టు తీర్పు జలగం వెంకట్రావుకు అనుకూలంగా వచ్చిన నేపథ్యంలో వెంకట్రావు అభిమానులు, సంబరాలు జరుపుకున్నారు. ఇదే సమయంలో నాలుగు సంవత్సరాలకు పైగా ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ నాయకునిగా చక్రం తిప్పిన వనమా వెంకటేశ్వరరావు అనునాయులు, ప్రజాప్రతినిధులు తాము ఎప్పటికీ వనమా వెంకటేశ్వరరావు కు మద్దతుగా నిలబడతామని సమావేశాలు పెట్టి మరి స్పష్టం చేశారు. ఇది జరిగి కొంత కాలమైనప్పటికీ ప్రస్తుతం ఇరు వర్గాలు మౌనంగా పరిస్థితులను గమనిస్తున్నాయి. తమకు వ్యతిరేకంగా హైకోర్టులో వచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో తప్పక న్యాయం జరుగుతుందని, తుదకు తామే గెలుస్తామని, వనమాకు అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశాభావాన్ని వనమా వర్గీయులు వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క హైకోర్టు ఇచ్చిన తీర్పు, కేసు యొక్క తీవ్రతను బట్టి ఉందని, సుప్రీం కోర్టులో కూడా హైకోర్టు ఇచ్చిన తీర్పే తుది తీర్పుగా వస్తుందని జలగం వర్గీయులు నిబ్బరంగా ఉన్నారు. ఇలా గెలిచి ఓడిన, ఓడి గెలిచిన అభ్యర్థులు ఇరువురు బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతుండడంవల్ల, బిఆర్ఎస్ పార్టీ బాస్ సీఎం కేసీఆర్, ఎవరిని దగ్గరకు తీస్తారు? ఎవరితో దూరం పాటిస్తారనే విషయంపై కొత్తగూడెం ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఈ పరిస్థితులు ఇలా ఉండగా కొత్తగూడెం నియోజకవర్గం ప్రస్తుతం ఎమ్మెల్యే లేని నియోజకవర్గంగా రాష్ట్రంలో ప్రత్యేకంగా కనపడుతూ ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది.

## ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులే ..

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాన్ని సందర్శించాలని వసతులు, ఓటర్లకు అనుకూలతలు పరిశీలించాలని అన్నారు. తమ పరిధిలోని ప్రాంతంలో సోషల్, కమ్యూనిటీ, పొలిటికల్, లా అండ్ ఆర్డర్ పరిస్థితులు ఎలా ఉన్నాయో చూడాలన్నారు. బూత్ లెవల్ అధికారులు, తహసీల్దార్, ఎంపిడివో, ఎస్హెచ్ఓ లను పరిచయం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించి, సమస్యలు చర్చించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంతో ముఖ్యమని, ఎన్నికలకు ఎలక్టోరల్, ఇవిఎం, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బంది కీలకమని కలెక్టర్ అన్నారు. ప్రతి ఎన్నికలు క్రొత్తగానే చూడాలని, ఏ దశలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకూడదని, ప్రతి దశను సీరియస్ గా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ, ఇవిఎం ల నిర్వహణ పై సెక్టార్ అధికారులకు అవగాహన కల్పించి, ఇవిఎం లపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## కొండ చిలువ హల్‌చల్

### పట్టుకున్న అటవీ శాఖ అధికారులు

**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 02(మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురంలో ఓ కోళ్ల దుకాణంలో బుధవారం ఉదయం ఏడు గంటల సమయంలో ఓ కొండచిలువ ప్రత్యక్షమైంది.. కోళ్ల దుకాణ యజమాని ఉదయం ఏడు గంటలకు తన దుకాణం దగ్గరకు రాగానే కోళ్ల పక్కనే కదులుతూ ఎటు వెళ్లలేని పరిస్థితిలో కొండచిలువ కనిపించింది. ఆ కోళ్ల దుకాణ యజమాని ఇర్ఫాన్ అటవీశాఖ అధికారులకు



సమాచారం ఇవ్వడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని కొండచిలువను బయటకు తీసుకొచ్చారు..అప్పటికే కొండ చిలువ రెండు కోళ్లను తినడంతో, ఎటూ కదలలేని స్థితిలో ఉంది. దాని నుండి కోళ్లను కక్కించి సమీప అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. ఈ కొండచిలువను చూడటానికి గ్రామస్తులు భారీ సంఖ్యలో చేరుకున్నారు.

## కార్మిక చట్టాలను అమలు చేయాలి

**ఖమ్మం, ఆగష్టు 2(మనంన్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది అసంఘటిత రంగమే కాకుండా టైల్స్ రంగంలో కూడా వేలాదిమంది కార్మికులు శ్రమ చేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నారని, వారందరికీ చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ఆగస్టు 4 తారీఖు నాడు హైదరాబాదులో జరిగే కార్మిక గర్జన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య పిలుపునిచ్చారు. బుధవారం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో టైల్స్ రంగా కార్మికుల జనరల్ బాడీ యూనియన్ అధ్యక్షులు గౌస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ అసంఘటిత రంగంలో ఉన్న వివిధ రంగాల కార్మికులకు కనీస వేతనాల జీవోలు లేక వ్యాపార వర్గాల దయాదాక్షరాలపై ఆధారపడి బతుకుతున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చి పదేళ్లవుతున్నా 73 జీవో అమలు చేయకుండా బడా పారిశ్రామిక అధిపతివులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు.

## హళావత్ దుర్గా నాగేందర్‌కు మాధవీ రెడ్డి నివాళి



**కూసుమంచి, ఆగష్టు 2 (మనం న్యూస్)**:పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం కొక్యా తండా కు చెందిన బాలాజీ, భారతీ దంపతుల కుమారుడు దుర్గా నాగేందర్ పాలేరు జవహర్ నవోదయ లో విద్యాబ్యాసం చేస్తున్నారు, దురదృష్టవశాత్తు 5 రోజుల క్రితం స్కూల్ లో క్లీనింగ్ పనులు చేస్తుండగా నాగేందర్ విద్యుత్ షాక్ తో దూర్మరణం పాలు అయ్యారు, బుధవారం నాడు జరిగిన నాగేందర్ శ్రద్ధాంజలి కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి హాజరై అతని చిత్ర పటానికి పూలమాల వేసి , శ్రద్ధాంజలి ఘటించారు. పుత్ర శోకం లో ఉన్న నాగేందర్ తల్లి తండ్రులు బాలాజీ, భారతీ లను ఓదార్చి ,ధైర్యం చెప్పి ,5000 ల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. వారి కుటుంబానికి అండ గా ఉంటా అని హామీ ఇచ్చారు, మాధవీ రెడ్డి తో గ్రామ నాయకుడు సైదానాయక్, పూలిసింగ్, యువజన కాంగ్రెస్ నాయకుడు జగన్ నాయక్ చందర్, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు, కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకుడు అద్దంకి కోటయ్య చారి, కూసుసుమంచి మండల నాయకుడు ఊళ్ళోజు తిరుమలేష్, యువజన కాంగ్రెస్ నాయకుడు ఎల్లావుల రవి తదితరులు ఉన్నారు.

## చరణ్ రెడ్డిని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు



**,కూసుమంచి, ఆగస్టు 2 (మనం న్యూస్)**: మండలంలోని నాయకన్ గూడెంగ్రామం కాంగ్రెస్ నాయకులు యారానాగుల రమేష్ నాయక్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు రాం రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి ని తమ స్వగృహం హైదరాబాదులోని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తిరుపతి దేవాలయ ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి

### మరొకరికి గాయాలు



**కూసుమంచి ఆగస్టు 2 (మనం న్యూస్ )**:కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామంలో బైకు అదుపుతప్పి కల్వర్టులో పడ్డది, గంగ బండ తండ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల్లో ఒక వ్యక్తి మృతి చెందాడు ,ఇంకొక వ్యక్తి సీరియస్ గా ఉంది, గంగ బండ తండా కు చెందిన వడిత్య హరి అనే వ్యక్తి మృతి చెందాడు , మలుసూరు కు తీవ్రంగా గాయాలు అయినాయి , గంగ బండ తండా నుండి మోటాపురం వైపు వెళుతుండగా ఈ సంఘటన జరిగింది ,మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో బైక్ స్కిడ్ అయి ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు .బుధవారం ఉదయం పశువుల కాపరి గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

## గాయపడ్డ మల్సూర్ ప్రాణాలను కాపాడిన ఎస్సై రమేష్ కుమార్

### పోలీస్ కారులో ఆసుపత్రికి తరలింపు



**కూసుమంచి,ఆగస్టు 2(మనం న్యూస్)**:కూసుమంచి మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడిపోయి ఓ వ్యక్తి మృతి చెందగా, మల్సూర్ కు తీవ్ర గాయాలై పడిపోయి ఉన్నాడు. సమాచారం అందుకున్న ఎస్సై రమేష్ కుమార్ సంఘటన ప్రదేశానికి వెళ్లి తీవ్ర గాయాలైన మల్సూను 108 కోసం ఎదురు చూడకుండా పోలీస్ కారులో గాయపడ్డ వ్యక్తిని సమయానికి ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడారు. దీంతో వైద్యులు మరో ఐదు నిమిషాలు ఆలస్యం అయితే యువకుడు ప్రాణాలు పోయేవని అన్నారు. ఓ నిండు ప్రాణాన్ని కాపాడిన కూసుమంచి ఎస్ఐ రమేష్ కుమార్ తీవ్రంగా గాయపడ్డ ,మల్సూర్ను ఎస్ఐ కార్లు ఎక్కిస్తున్నపోలీసులు దీంతో ఎస్ఐ ని మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## మండలంలో ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు

### తల్లిపాలు అమృతతుల్యం





**వెరా, ఆగష్టు 02(మనం న్యూస్)**: మండలంలో తల్లిపాల వారోత్సవాలు ఈ నెల ఒకటి నుంచి ప్రారంభమయ్యాయి. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అంగన్వాడి టీచర్లు ఆయాలు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు.ప్రస్తుతం తల్లిపాల ప్రాముఖ్యతను చాటేందుకు ఐసిడిఎస్ సూపర్వైజర్లు మాలతి,షేక్ బీ జాన్బీల ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల సోమవరం,మండల పరిధిలోని గొల్లపూడి గ్రామాల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంతో పాటు,శిశువుకు రోగ నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు తప్పక పట్టించాలని, డబ్బా పాలు పోత పాలు పట్టించడం వల్ల శిశువు ఎదుగుదల లోపంతో పాటు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. బిడ్డ జన్మించగానే ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్ల రక్షణకు ముర్రుపాలు అవసరమని,తల్లిపాలు శ్వాస కోసం వ్యాధులు,ఆస్తమా, అలర్జీ,చర్మ వ్యాదుల నుంచి రక్షిస్తాయని అన్నారు.వీటిలో విటమిన్ ఏ ఎక్కువగా ఉంటుందని,శిశువుకు అన్ని పోషకాలను సమకూరుస్తాయని అన్నారు. శిశువుకు నెల దాక తల్లిపాలు ఇవ్వాలని,ఆ తర్వాత రెండేళ్ల వరకు తల్లిపాలతో ఆహారం అందించాలని సూపర్వైజర్లు మాలతి,బీజాన్బీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మ,శ్రీదేవి,సుజాత, సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకుంటా

### :మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి





**వైరా, ఆగష్టు 02(మనం న్యూస్ )**నియోజకవర్గ కేంద్రమైన వైరాలో వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి పలు బాధిత కుటుంబాలను బుధవారం పరామర్శించారు ఈ సందర్భంగా వైరా శాంతినగర్ లో గుండెపోటుతో మరణించిన కొమ్ము దానేలు కుటుంబాన్ని పరామర్శించారు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు దేవరకొండ కొప్పు స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు సంత బజారులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దంతాల శ్రీను దశదిన కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని, తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను సబ్బండ వర్గాల ప్రజలకు అందే విధంగా కృషి చేస్తుందని రాబోయే కాలంలో కూడా ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ను సీఎం చేయాలని కోరారు ఆమె వెంట పలువురు నాయకులు మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మందడపు శంకర్రావు తదితరులు ఉన్నారు.

## టిఎల్ పేటలో చైన్ స్నాచింగ్

**– కేసు నమోదు**

**ఏన్కూరు, ఆగస్టు 2(మనం న్యూస్)**: ఏన్కూరు మండలంలో చైన్ స్నాచింగ్ కలకలం రేపింది. మండల పరిధిలోని తూతక్కలింగన్నపేట గ్రామంలో మంగళవారం రాత్రి మహిళ మేడలో నుంచి బంగారు గొలుసును దుండగులు లాక్కెళ్ళారు. పోలీసుల కథనం ప్రకారం టిఎల్ పేట గ్రామ బైపాస్ రోడ్డులో ఇల్లూరి హైమావతి అనే మహిళ కిరాణా షాప్ నిర్వహిస్తుంది. మంగళవారం రాత్రి 9:30 గంటల సమయంలో మహిళ ఒంటరిగా ఉండటానికి గమనించి గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్ పై వచ్చి మద్యం కోసం అటు ఇటు తిరుగుతూ మంచినీళ్లు కావాలని ఆమె దుకాణం వద్ద ఆగారు. మంచినీళ్లు ఇవ్వగా, కూల్ వాటర్ కావాలని అడిగారు. కూల్ వాటర్ కోసం కిందకు వంగగా మహిళ మెడలోని గొలుసును గట్టిగా గుంజగా ఆమె పెద్దగా కేకలు వేయడం, దొంగని గట్టిగా పట్టుకునే క్రమంలో గొలుసు కింద పడిపోయింది. చుట్టుపక్కల వారు వచ్చేసరికి పల్సర్ బైక్ పై ఇద్దరు దొంగలు పరారయ్యారు. దీంతో మహిళ మెడకు గాయమైంది. దొంగలు ఏన్కూరు నుండి తల్లాడ వైపు వెళ్లినట్లు సమాచారం. బాధితురాలు హైమావతి ఫిర్యాదు మేరకు బుధవారం ఎస్ఐ బాదావత్ రవి సంఘటన స్థలాన్ని సందర్శించారు. సీసీ కెమెరాలను, పరిశీలించగా దుండగులు ముఖాలు కనబడకుండా హెల్మెట్, మాస్కులు, ధరించి వాహనానికి నెంబర్ ప్లేట్ లేకుండా ఏన్కూరు నుండి తల్లాడ వైపు వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ఇంటర్ లో స్పాట్ అడ్మిషన్లు

**ఏన్కూరు, ఆగస్టు 2(మనం న్యూస్)**: ఏన్కూరు లో ని తెలంగాణ రాష్ట్ర గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసిలో ఓసి-3, బిసి-9 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు. ఆసక్తిగల ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులు ఈనెల 5వ తేదీ ఉదయం 10.30 గంటలకు కళాశాలలో జరిగే స్పాట్ కౌన్సిలింగ్ కు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు. పదవ తరగతిలో 7 జిపిఏ ఆ పైన ఉత్తీర్ణత సాధించిన వారి ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9701222080 ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

# ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం చేసినందుకు సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు




**మధిర, ఆగస్ట్2( మనం న్యూస్):** టిఎస్ఆర్టిసి ను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయాలని ఇటీవల తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని టిఎస్ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ మధిర డిపో కమిటీ స్వాగతిస్తుందని, అదే సందర్భంలో అనేక విషయాలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని నాయకులు కోరారు. మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని కాలయాపన చేయకుండా త్వరితగతిన కార్మికులు ఆశించే పద్ధతిలో సకాలంలో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. 01-04-2017, 01-04-2021 సంవత్సరాలకు సంబంధించిన రెండు వేతన సవరణలకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలి. బకాయిలకు, మరియు 01-04-2013 కు సంబంధించిన బాండ్ల చెల్లింపు సంబంధించిన సమస్యను పరిష్కరించాలి. సిసిఎస్, పిఎఫ్, ఎంఆర్డిఎఫ్, ఎస్బిటి లకు సంబంధించిన డబ్బులను ఆర్టీసీ సంస్థ వాడుకున్న వాటిని పూర్తిగా తక్షణం చెల్లింపు గురించి చర్చించాలి. ఆర్టిసి ఆస్తుల పరిరక్షణ, కార్మికుల పని భారం తగ్గింపు, ఉద్యోగు భద్రతకు సంబంధించిన సమస్యల పరిష్కారం, సంస్థలో ఉన్నటువంటి అన్ని కేటగిరీల వారికి ప్రమోషన్లు కల్పిస్తూ ఖాళీలను పూర్తి చేయడం, ప్రభుత్వం నియమించే కమిటీలు యూనియన్ నాయకులకు తప్పనిసరిగా ప్రాతినిధ్యం కల్పించడం తదితర పెండింగ్ సమస్యలన్నింటిని విలీన ప్రక్రియకు ముందుగానే పూర్తి చేసి తద్వారా కార్మికులకు సక్రమమైన న్యాయం జరుగుతుందని భావిస్తూన్నామని టి ఎస్ ఆర్ టి సి మధిర ఎంప్లాయ్ యూనియన్ నాయకులు తెలియజేశారు.

## మహేంద్ర ఫైనాన్స్ సిబ్బంది వేధింపులు తాళలేక

# ఆత్మహత్య చేసుకున్న కుటుంబాల నిరసన

**మధిర,ఆగస్ట్2(మనం న్యూస్):** మధిర పట్టణంలోని మహేంద్ర ఫైనాన్స్ వద్ద రుణాలు తీసుకున్న బాధితులు వాయిదాలు చెల్లింపు క్రమంలో ఫైనాన్స్ కంపెనీ వాళ్ళు చేసిన వేధింపుల వల్ల ఖమ్మంపాడు గ్రామం నందు ముగ్గురు చిన్న రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మరి కొంతమంది తీవ్రమైన మానసిక వేదనకు గురవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు రీత్యా ఒకటి లేదా రెండు కిస్తీలు చెల్లింపులో జాప్యం జరిగినప్పుడు సిబ్బంది సరాసరి ఇంటికి వెళ్లి ఇంటి లోపలికి వెళ్లి మహిళలను పిల్లలను బయటకు వెళ్ళండి తలుపులు వేస్తామని బెదిరిస్తున్నారు అని ఖమ్మంపాడు గ్రామానికి చెందిన మహిళ రైతు వజ్రమ్మ తెలియజేశారు. తాను తీవ్రమైన అవమానానికి గురైనని ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పు చేసి ఫైనాన్స్ రుణం మొత్తం ఒకేసారి చెల్లిస్తానని చెప్పడంతో ఫైనాన్స్ సిబ్బంది అసహనానికి లోనై ఆమెను మరియు ఆమె వెంట వెళ్ళిన వారిని మెడ పట్టుకుని బయటికి నెట్టారు. ఫైనాన్స్ వాళ్ళు చేస్తున్న ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఫైనాన్స్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా నాయకులు మందా సైదులు సంఘీభావం తెలియజేశారు. ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతుల ప్రైవేటు అప్పులకు వెళ్లి అవమాన పడుతున్నారని అదిక వడ్డీలతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధిర మండలంలో ఫైనాన్స్ కంపెనీల వేధింపులు పెరిగాయని ఈ సమస్యను రైతులు తమ దృష్టికి తీసుకు వచ్చారని పెండింగ్లో ఉన్న కిస్తీలను



చెల్లింపుల కొరకు ఫైనాన్స్ సిబ్బంది చట్టపరంగా వ్యవహరించాలి తప్ప భౌతికంగా వెళ్లి రైతులను రైతు కుటుంబ సభ్యులను అవమానపరచడం అగౌరపరచడం బెదిరించటం ఒత్తిడి చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. రైతాంగం ఇంత పెద్ద మొత్తంలో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ అధికారులు పట్టనట్టు ఉండటం వల్లనే మహేంద్ర ఫైనాన్స్ వేధింపులు ఆగడాలు తీవ్రమవుతున్నాయని అన్నారు. మహేంద్ర ఫైనాన్స్ వేధింపుల వల్ల చనిపోయిన కుటుంబాలకు 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని మహేంద్ర ఫైనాన్స్ యొక్క గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్, సిఐటియు మండల కన్వీనర్ పడకంటి మురళి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వద్రణపు మధు ,బడిత్య లాలు, నాయుడు శ్రీరాములు, అంకె శివయ్య ,అంగడాల అమరయ్య, తొలికొండ రామ కిషోర్ మరియు ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



**కారేపల్లి, ఆగస్టు2 (మనం న్యూస్);** కారేపల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించా మని ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య తెలిపారు. బుధవారం కారేపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కార్యనిర్వాహణాధికారి ఎన్ శేషయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఐలయ్య మాట్లాడుతూ గతంలో నిర్వహించే సంత చుట్టుపక్కల జిల్లాలోని అతి పెద్దదిగా ఉండేదని కాలక్రమంలో సంత వైభవం కనుమరుగైందన్నారు. తిరిగి అదే విధంగా సంత నడిచేలా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చింత సుజాత, వెంకటేశ్వర్లు, రాములు, సీతయ్య, సిబ్బంది మోహనకృష్ణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీస్



**మధిర,ఆగస్ట్2(మనం న్యూస్):** మధిర మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, 9,10,11 తేదీలలో వంట బంద్ చేసి సమ్మె నిర్వహిస్తామని సమ్మె నోటీసును స్థానిక ఎంఈఓ ఆఫీస్ నందు అందించడం జరిగింది. అనంతరం సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ మధిర మండలంలోని ప్రభుత్వ స్కూలలో మధ్యాహ్నం భోజనం వండి వడ్డించు కార్మికులం, ప్రభుత్వం వారు, పిల్లలకు పెట్టిన భోజనం బిల్లులు ఇవ్వనందున, నా దగ్గర పెట్టుబడి లేక వంట చేయలేకపోతున్నాం, అని పెరిగిన ధరలకు అనుగుణంగా మా సమస్యలు పెరుగుతున్నాయి, మా బిల్లులు రావడం లేదు, స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇచ్చిన హామీలు అమలు జరగలేదు, విద్యాశాఖ మంత్రి జులై నుండి బిల్లులు ఇస్తామని, చెప్పిన రావటం లేదు, వెంటనే మా స్కూల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, వంట సరుకులు ప్రభుత్వమే ఇచ్చేలా చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు ఇచ్చేవరకు పెండింగ్ బిల్లులు ఇచ్చేవరకు, ఆగస్ట్ 9,10,11, తేదీలలో వంటలు బంద్ చేసి సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పడకంట మురళి, వీరాచారి, కృష్ణకుమారి,చిన్ని, రమాదేవి, ధనలక్ష్మి, సీతారామ, కనకలక్ష్మి, పర్జన్ బేగం,మస్తాన్ బీ మధ్యాహ్న భోజనం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవ వేడుకలు



**మధిర,ఆగస్ట్2(మనం న్యూస్)**:ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాల దినోత్సవాన్ని ఐ సి డి ఓ సూపర్వైజర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు ఒకటవ తారీఖు నుండి 7వ తారీఖు వరకు జరిగే తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని, బిడ్డ పుట్టిన సంవత్సరం వరకు తల్లిపాలు పట్టించాలని, ముర్రుపాలతో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, పిల్లలకు రోగాలు రాకుండా ముర్రుపాలు కాపాడతాయనీ నవజాతి శిశు మరణాలు నివారించవచ్చని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, అంగన్వాడి టీచర్లు తల్లిపాల వారోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పిల్లలకు కొత్తగా వచ్చిన ఫ్రీ స్కూల్ కిట్టును సర్పంచ్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ స్టాఫ్ సిహెచ్ఓ కాంతమ్మ, పీహెచ్ ఎన్ రాణి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులు నేరుగా స్టేషన్ కు రండి : సిఐ

**కారేపల్లి, ఆగస్టు2 (మనం న్యూస్);** ఫిర్యాదు దారులు నేరుగా స్టేషన్కు వచ్చి తన సమస్యలపై ఫిర్యాదు చేయాలని కారేపల్లి సీఐ తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం కారేపల్లి లోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు విఘాతం కలిగితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగితే సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. యువత అనవసరమైన వివాదాల జోలికి వెళ్లి తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. పోలీస్ స్టేషన్లో సమస్యల పరిష్కారానికి దళారులను ఆశ్రయించవద్దని కోరారు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు తదితరులు పాల్గొన్నారు.






# కండ్ల కలక వ్యాధిపై అవగాహన

**మధిర,ఆగస్ట్2(మనం న్యూస్):**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పీహెచ్సీ వైద్య లు డా పృథ్వీ మరియు పారా మెడికల్ బృందం సమూయుక్త గా మండల పరిధి మహాదేవ పురం, మధిర సాయి బాబా గుడి దగ్గర లో మధిర బీసీ గరల్స్ హాస్టల్ ఎస్టి గరల్స్ హరిజన వాడ ఏరియాల్లో వైద్య బృందం చే సీజనల్ వ్యాదు లు కండ్ల కలకా నివారణ గురించి వివరించి తగిన మందులు ఇచ్చి నారు. వ్యక్తి గత పరి శుభ్రత కల్గి ఉండాలి అని సరి ఐనా పోషకాహారం తీసుకోవాలని సూచించారు. 14 వార్డు మెంబెర్ వంకాయాలపాటి వెంకటనాగేశ్వరావు (బుల్లెట్ నాగేశ్వరావు ) మధిర మున్సిపాల్ కమిషన్ర్ రమాదేవి మధిర -1 పల్లె దావాఖానా వైద్యరాలు హేమలత ,ఆరోగ్య పరివేక్షకులు ఆర్వి సుబ్బలక్ష్మి, ఆరోగ్య హెచ్ఈవో గోవింద్ హాస్టల్ వెలల్ ఫె ర్ అధికారులు ఆరుణ ,శృతి ఏఎన్ఎం విజయ కుమారి, లక్ష్మి గుర్రం శ్రీనివాస్, అంగన్వాడీ లు పద్మ ,లత ఆశ కార్యకర్తలు, ఆయా ప్రాంత పెద్దలు మహాదేవపురం హెల్త్ క్యాంపు లు సర్పంచ్ బంగారమ్మ, పల్లె దావఖన వైద్య బృందం ఐశ్వర్య , ఏయన్ యం విజయ పాల్గొన్నారు.

# పంట పొలాలు ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు

**కారేపల్లిరూరల్, ఆగస్టు2 (మనం న్యూస్)**;పంట పొలాల్లో అక్రమంగా ప్రవేశించి ధ్వంసం చేసిన 14 మంది పై బుధవారం కారేపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్లు కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు తెలిపారు. భాగ్యనగర్ తండాకు చెందిన ఇస్లావత్ తారాచంద్ 2003 సంవత్సరములో సుర్య తండకు చెందిన బాణోత్ హుస్సేన్ వద్ద సాదా బైనామాతో 4ఎకరాలు28 కుంటలు కొనుగోలు చేశాడు. ఈ క్రమంలో తారాచంద్ బుధవారం వరి పొలంలో పని చేసుకుంటుండగా సూర్యా తండా గ్రామానికి చెందిన గుగులోత్ సొమ్లా, బానోతు హుస్సేన్ లు మరి కొంతమందితో కలిసి అక్రమముగా ప్రవేశించి దుగాలను ధ్వంసం చేసి తారాచంద్ పై దాడి చేశారు.దీనిపై తారాచంద్ ఫిర్యాదు చేయగా 14 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# విఆర్ఏల ఆత్మ గౌరవం పెంచిన గొప్ప నాయకుడు సీఎం కెసిఆర్

## విఆర్ఏల ఆత్మీయ సమ్మేళనంలో ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య

## సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలు, చిత్రపటాలకు క్షీరాభిషేకాలు

## ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కి పూలాభిషేకం తో ఘన స్వాగతం



**కల్లూరు టౌన్, ఆగస్ట్ 2(మనం న్యూస్):** తమ సేవలను గుర్తించి రెగ్యులరైజ్ చేసినందుకు ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని, ఏన్నో ఏండ్ల కలను నెరవేర్చి తమ కుటుంబాలకు భరోసా కల్పించారని వీఆర్ఏలు ఆనందం వ్యక్తం చేస్తూ కల్లూరులో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీకి ఖమ్మం జిల్లాలోని విఆర్ఏలు క్షీరాభిషేకం చేసారు. విఆర్ఏల సమస్యలను శాసనసభ పక్షాన, పలుమార్లు కలసి ప్రభుత్వానికి తెలిపిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కి హర్షాతిరేకలతో ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కి పూలాభిషేకంతో విఆర్ఏలు ఘన స్వాగతం పలకగా, వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం భోజనాలు చేసారు. నీరటి, మస్కూరు, లష్కర్ వంటి కాలం చెల్లిన పేర్లతో పిలుచుకుంటున్న, భూస్వామ్య వ్యవస్థకు చిహ్నాలుగా మిగిలిన విఆర్ఏ వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేస్తూ చారిత్రక నిర్ణయం ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ఇది ఎన్నికల కోసమో రాజకీయాల కోసమో చేసింది కాదని వీఆర్ఏల కష్టాన్ని గుర్తించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలపాలంటూ కోరారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యే లాగా వీఆర్ఏల కోసం పోరాడానని తెలిపారు. కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు ఇది ఎన్నికల స్టంట్ అంటూ విమర్శిస్తున్నారని అలాంటి వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి వీఆర్ఏలు ఎవరైనా ఆకస్మిక మరణానికి గురైతే వారి కుటుంబంలో ఉద్యోగ అవకాశాలు ఇప్పిస్తామని కెసిఆర్ ప్రభుత్వం తెలిపింది అని తెలిపారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో వి ఆర్ ఏ ల పై కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమను చూపిస్తుందని వాళ్ల అధికారంలో ఉన్నప్పుడు వీఆర్ఏలు గుర్తుకు రాలేదా అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల జిల్లా జేఏసీ చైర్మన్ ఎస్ కే అజీజ్, రాష్ట్ర ఆర్గనైజర్ కార్యదర్శి శ్రీమతి వీరబాబు అధ్యక్షులు మీర్జాని షరీఫ్ అల్లూరు మండల మహిళా అధ్యక్షురాలు మౌనిక తో పాటు జడ్పిటిసి కట్ట అజయ్ బాబు, లక్కినేని రఘు పేనుబల్లి మండల అధ్యక్షులు వెంకట్రావు . ఎంపీపీ లక్కినేని అలేఖ్య, బాబోలు లక్ష్మణరావు, కాటంనేని వెంకటేశ్వర్లు, పెదకంటి రామకృష్ణ, ఆత్మ చైర్మన్ వనమా వాసు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవ రెడ్డి ఎస్కే కమ్లి తదితరులు ఉన్నారు.



# హోరెత్తిన 'సండ్ర' నినాదం

## కృతజ్ఞత సభలో కెసిఆర్ కి ప్రశంసల వెల్లువ

## సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాల పరంపర





**కల్లూరు, ఆగస్టు 02( మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో 21500 మంది, జిల్లా వ్యాప్తంగా 632 మంది, కల్లూరు డివిజన్ పరిధిలో 154 మంది వీఆర్ఏల జీవితాల్లో వెలుగులు నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అభినందిస్తూ, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యకు జిల్లా వీఆర్ఏల జేఏసీ సంఘం కృతజ్ఞత సభ ద్వారా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వీఆర్ఏల సమస్యలపై ప్రతిపక్ష ఎమ్మెల్యే తరహాలో మాట్లాడి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేసిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ను జై సండ్ర, జై జై సండ్ర అంటూ నినాదాలతో ఖమ్మం జిల్లా వీఆర్ఏల జేఏసీ లు కృతజ్ఞతలు తెలియజేశారు. వీఆర్ఏల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహానేతని కొనియాడారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ తరతరాలుగా కొనసాగుతున్న వెట్టిచాకిరికి విముక్తి పలికి, వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తూ అర్హతలను బట్టి పదోన్నతులను కల్పిస్తూ వారి జీవితాలకు వెలుగులు నింపిన మహానేత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని, కృతజ్ఞత సభ ద్వారా ఎటువంటి ప్రశంసలు సన్మానాలు జరిగిన ముఖ్యమంత్రి కే దక్కుతాయని అన్నారు. అనంతరం మండలాల వారీగా జిల్లాలోని వీఆర్ఏల జేఏసీ లు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలను ఉద్దేశించి తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తారని వీఆర్ఏలకు జరిగిన న్యాయమే తమకు జరుగుతుందని నమ్మకంతో అంగన్వాడీలు, గోపాల మిత్రులు, గ్రామపంచాయతీ కార్మికులు, వ్యవసాయ తనిఖీ కేంద్ర కార్మికులు పలురకాల సిబ్బంది ఎమ్మెల్యే సండ్రకు వినతి పత్రాలు అందజేశారు. క్రింది స్థాయి ఉద్యోగస్తులు పడే ఇబ్బందులను వారి ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆయన చొరవతో పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు జడ్పిటిసి కట్ట అజయ్ బాబు రైతుబంధు మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, బిఆర్ఎస్ యువజన నాయకుడు పెదకంటి రామకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కిడ్నీ బాధితుడు మాతిపోగు రవి నీ పరామర్శించిన సండ్ర

## రూ.50 వేల ఆర్థిక సహాయం

## అండగా ఉంటామని హామీ



**కల్లూరు టౌన్, ఆగస్ట్ 2(మనం న్యూస్):** కల్లూరు పట్టణం లో నీ శాంతినగర్ కు చెందిన మాతిపొగు రవి కి రెండు కిడ్నీలు పూర్తిగా పాడయిపోయి డయాలసిస్ సహాయంతో రోజులు ఈడిస్తున్న బాదితుడిని, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి నివాసగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. రూ,, 50,000/- (యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయంగా అందజేశారు. రవికి కిడ్నీ దాతలు ఎవరైనా ముందుకు వస్తే శాస్త్ర చికిత్స కు అయ్యే ఖర్చులు పూర్తిగా ప్రభుత్వ సహాయంతో చేపిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం తన కుటుంబ అవసరాలు, మందులకు అయ్యే ఖర్చులు ఇబ్బందులు పడకుండా ఏర్పాటు చేస్తానని అన్నారు. దైర్యంగా ఉండాలనీ చెబుతూ త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. మరియు మంద పెద్ద కృష్ణ కాళ్ళ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా ఐదు వేలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో రై.స.స. మండల కన్వీనర్ డా, లక్కినేని రఘు, కాటంనేని వెంకటేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్, రాచమళ్ళ నాగేశ్వరరావు, చారుగుండ్ల కిరణ్, సందీప్, సర్పంచ్ లు నందిగాం ప్రసాద్, కువ్వారపు విజయరావు, వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి స్వరూప రమేష్, దార్ల నరసింహారావు, నాయకులు మాజీ ఎంపిటిసి ఖమ్మంపాటి పుల్లారావు, యంగల పెంటయ్య, వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, మోదుగు రమేష్, అద్దంకి అనీల్, కొత్తపల్లి కృష్ణ, వంశీ, గొడ్ల రాంబాబు, ఖమ్మంపాటి అప్పల స్వామి, రమేష్, తెళ్లపుట్ట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డు ల సమస్యలు పరిష్కరించాలి

## ఎంఎల్ఏ సండ్రకి వినతి పత్రం అందచేత



**కల్లూరు టౌన్, ఆగస్ట్ 2(మనం న్యూస్):** వ్యవసాయ మార్కెట్ కమిటీ లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డు కమిటీ కల్లూరు మండల అధ్యక్షుడు షేక్ మహ్మద్ అధ్వర్యంలో బుధవారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్కెట్ ఆవరణం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మహ్మద్ విలేకరులతో మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా తర్డ్ పార్టీ ఉద్యోగులుగా చాలి చలని జీతాలతో బతుకు నడిపిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే మాజీవితాలు బాగుపడతాయి అని తెలంగాణ పోరాటంలో పాల్గొనడం జరిగిందని మాలాంటి సెక్యూరిటీ గార్డు లు రాష్ట్ర వ్యాప్తంగా 1200 వందల మంది ఉన్నారని,జిల్లాలో 118 మంది ఉన్నారని ఈ విషయం సీఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి మా సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాను అని అన్నారు.

# ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డిపిఓ రమాకాంత్



**దమ్మపేట, ఆగష్టు 2(మనం న్యూస్) :** మండలంలోని పలు గ్రామాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. మందలపల్లి దమ్మపేట బంజర పట్వారి గూడెం గ్రామాల్లో ఉదయం 9 గంటలకు నుండి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అలాగే కూలీలతో పారిశుద్ధ్య పనులను చేయించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రజలకు పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించాలని అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నాగేశ్వరరావు గ్రామపంచాయతీ కార్యదర్శులు సర్పంచులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అధికార యంత్రానికి ముందుచూపు లేకనే ఏజెన్సీ ప్రజలకు కష్టాలు

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**
**– గ్రామీణ ప్రజలను పరోక్షంగా వెలివేస్తున్న నిర్లక్ష్యం**
**–పక్కాగృహాలు నిర్మించేవరకు పునరావాస కేంద్రాలు కొనసాగించండి**
**– పెనుబల్లి, పాత కొత్తగూడెం ఎస్సీ కాలనీలను సందర్శించి సిపిఐ బృందం**



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 2 (మనంప్రతినిధి):** అధికార యంత్రాంగానికి చూపులేకపోవడం వల్లే ప్రతీఏటా వర్షా కాలంలో ఏజెన్సీ గామాల గిరిజనులు, గిరిజనేతల ప్రజలు ముంపు భారినపడి కష్టాలు పడుతున్నారని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వర్షాలకు దెబ్బతిని ప్రమాదకరంగా మారిన చుంచుపల్లి మండం పెనుబల్లి బ్రిడ్జిని పరిశీలించిన అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాత కొత్తగూడెంలో ఎస్సీ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రతీ ఏటా ప్రజలు ముంపు భారినపడుతున్నా, వరదలతో వంతెనలు మునిగి భాహ్య ప్రపంచంతోతో గ్రామీణ ప్రజల సంబందాలు తెగిపోయి ఇబ్బందులకు గురి అవుతున్నా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఆలోచన లేకపోవడం అక్కడి ప్రజలు చేసుకున్న పాపమా అని ప్రశ్నించారు. పాల్వంచ చెక్ డ్యామ్ నిర్మాణంలో చోటుచేసుకున్న అవినతి మూలంగానే వరదలకు ధ్వంసమై రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. పెనుబల్లి వంతెన శిధిలావస్తకు చేరినప్పటికి పుననిర్మాణంకోసం ఎలాంటి చర్యలు చేపట్టకుండా అధికార యంత్రాంగం, ప్రభుత్వం గ్రామ ప్రజలు పక్షం రోజులు గ్రామానికే పరిమితం కావాల్సి వచ్చిందని, ఇది రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం పెనుబల్లి గ్రామ ప్రజలను పరోక్షంగా వెలివేయడమేనన్నారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, జిల్లా వ్యాపితంగా వరద తాకిడికి వంతెలను రహదారులు దెబ్బతిని జనజీవనం అస్తవ్యస్తంగా మారిందని, వర్షాల సమయంలో కంటితుడుపు చర్యలు మినహా శావ్వత పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. పాత కొత్తగూడెం ఎస్సీ కాలనీవాసులు గత ప్రభుత్వాల హయాంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పూర్తిగా దెబ్బతిని ప్రమాదకర పరిస్థితిలో కాలం వెల్లదీస్తున్నారని, వర్షాలు వచ్చినప్పుడు కాలనీ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి చేతులు దుపులుకుంన్నారని అన్నారు. ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించే వరకు ఎస్సీ కాలనీ ప్రజలకు పునరావా కేంద్రాల్లో ఆశ్రయం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణంలోని ఏ పవర్హౌస్ బస్తి, గంగాబిషన్ బస్తీల్లో పర్యటించి పర్యటనలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్రావు, బాగం మహేశ్వర్రావు, సర్పంచ్ రెడ్డి శ్రీను, కిలారు ప్రపసాద్, కూసపాటి శ్రీనివాస్, పుట్టి భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, రామలక్ష్మి, ధనలక్ష్మి, మందాకిని, నాగరాజు, నాగయ్య, మల్లేష్, భాస్కర్, గోపమ్మ, వరలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతూ అసెంబ్లీలో ప్రకటించాలి

**– జీవో 22 ప్రకారం వేతనాలు చెల్లించాలి**
**– ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ**
**– ఏఐటియుసిలో చేరిన వంద మంది కాంట్రాక్టు కార్మికులు**



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 2 (మనంప్రతినిధి) :** త్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 35వేల మంది కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ, వర్కర్స్ యూనియన్ కార్పోరేట్ కార్యదర్శి వంగా వెంకట్ డిమాండ్ చేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. గత ఏడాది సెప్టెంబర్ కార్మికులకు సంబందించి అనేక సమస్యలపై ఒప్పందాలు కుదిరాయని, ఈ ఒప్పందాలను అమలు చేయకుండా యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. కాంట్రాక్టర్లు కార్మికుల శ్రమను దోచుకుంటూ చట్టబద్దమైన వేతనాలు, సౌకర్యాలు ఏర్పాటు చేయనప్పటికి సింగరేణి అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఉత్పత్తి, ఉత్పాదకతలో పరోక్షంగా సహకరిస్తున్న కాంట్రాక్టు కార్మికులను యాజమాన్యం గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్పోరేట్ ఏరియా నుండి సుమారు వంద మంది కాంట్రాక్టు కార్మికులు ఏఐటియుసిలో చేరారు. వీరికి నాయకులు ఎర్రకండువా కప్పి యూనియన్లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు కిష్టాఫర్, రమణమూర్తి పాల్గొన్నారు. కార్పోరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఎం.చంద్రశేఖర్, కె.నరసింహారావు, వినోద, అనసూర్య, శంకర్, ఎస్.లక్ష్మి, సుభద్ర, సిహెచ్. శ్రీను, సమ్మయ్య, హరి, సాంబ, గిరి, లక్ష్మి, అప్పారావు, కృష్ణవేణి, పద్మ తదితరులు యూనియన్లో చేరినవారిలో ఉన్నారు.

# పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ



**దమ్మపేట, ఆగష్టు 2(మనం న్యూస్) :** దమ్మపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని ముష్టిబండ గ్రామంలో గేదెలకు మరియు తెల్ల పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు మాట్లాడుతూ పశువుల్లో వ్యాధి నిరోధక టీకాలు చేసే ముందు నట్టల నివారణ మందుల కార్యక్రమం చేపడితే ఆ టీకా కాలం నిరోధక శక్తి పెంపొందించబడుతుంది అని ఆయన తెలియజేశారు అలానే ఏడో తారీఖు నుంచి మండలంలో గాలి కుంటునివారణ టీకాలు నిర్వహించబడతాయి అని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య సిబ్బంది గ్రామస్తులు పాడి రైతులు ముష్టిబండ నాచారం మోద్దుల గూడెం పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు మండలంలో బుధవారం రోజు 1817 పశువులకు నట్టల నివారణ మందులు ఇచ్చారు.

# డ్రమ్ సీడర్ వినియోగం ఇలా.... :

## నారు పెంచి నాట్లు వేసే విధానానికి స్వస్తి



**దమ్మపేట, ఆగష్టు 2 (మనం న్యూస్) :** దమ్మపేట మండలం కోడిసెలగూడెం గ్రామంలో ఐటీసీ సహకారంతో సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ వారి సూచనలతో పెనుబల్లి శేషగిరిరావు డ్రమ్ సీడర్ ని ఉపయోగించి వరి విత్తనాలు విత్తారు. ఈ కార్యక్రమంలో కృష్ణ కిషోర్ మాట్లాడుతూ సాదారణ వరి సాగు చేసే అన్ని నెల రకాల్లో డ్రమ్ సీడర్ విధానం చేపట్టొచ్చు ముందుగా భూమిని సిద్ధం చేసుకుని, వీలైనంత వరకు భూమి చదునుగా ఉండేలా చూసుకోవాలి, విత్తన రకాన్ని బట్టి ఎకరానికి 8 నుండి 12 కేజీ ల వరకు సరిపోతుందని, ఈ విధానం వలన 25 శాతం వరకు నీరు ఆదా అవుతుండడం వలన రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది మరియు ఈ విధానములో కూలీ ఖర్చు ఆదా అవుతుందని ప్రోత్సాహిస్తున్న ఐటీసీ బంగారు భవిష్యత్తు మరియు సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థల వారిని గ్రామ రైతులు అభినందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ సంస్థ ప్రెసిడెంటే రమా మణి మేడం ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీష్ , ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రంగారావు కమ్యూనిటీ ఆర్గనైజర్ రమేష్ మరియు రైతులు హాజరయ్యారు.

# కొత్తగూడెం కోర్టుకు హాజరుకావాలి

## ఖమ్మం డాక్టర్ కు షోకాజ్ నోటీసు




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 2 (మనంప్రతినిధి) :** ఖమ్మం సురక్ష హాస్పిటల్ డాక్టర్ జంపని రవితేజ (ఆర్థోపెడిక్ సర్జన్ )కు కోర్టుకు వ్యక్తిగతంగా హాజరుకావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ నోటీసు జారీ చేశారు. కేసు వివరాలిలా ఉన్నాయి. ఏనుకూరు మండలం తూతకలింగన్నపేట గ్రామనివాసి ఆశ్శ లక్ష్మి 2021 మార్చి 21న మోటారు వాహన ప్రమాదానికి గురి అయి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ పొందిన అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో ప్రమాద బాధిత నష్టపరిహారం కొరకు కేసు వేసి ఉన్నది. అందులో సహజంగా డాక్టర్ల ఎవిడెన్స్ అవసరం ఊొటూౌది. డాక్టర్ల యొక్క సమయాన్ని వృధా చేయకుండా కోర్టు వారు అడ్వకేట్ కమిషనర్ను నియమిస్తారు. అడ్వకేట్ కమిషనర్ ఉప్పు అరుణ్ కోర్టు నుండి కమిషనర్ వారంట్ తీసుకెళ్లి ముందుగా డాక్టరు హాస్పిటల్ యొక్క అపాయింట్మెంట్ తీసుకొని,ఆ డాక్టర్ అపాయింట్మెంట్ ఇచ్చిన టైం ప్రకారం కమిషనర్ పిటిషనర్ న్యాయవాది రెస్పాండెంట్స్ తరపున రెస్పాండెంట్స్ వారి తరపున న్యాయవాదులు కమిషనర్ తో పాటు ఫాలో అయి హాస్పిటల్ కి వెళ్లారు. ముందుగా సురక్ష హాస్పిటల్ మేనేజర్ సైదులు ద్వారా అపాయింట్మెంట్ పొంది ఉన్నారు. గత నెల 17 న అదేవిధంగా సురక్ష హాస్పిటల్ లో మధ్యాహ్నం హాజరై, మేనేజర్ సైదులు ద్వారా సదరు డాక్టరుకు విషయం తెలియపరిచారు. 12 గం20కి అపాయింట్మెంట్ ఇచ్చారు. అదే సమయానికి డాక్టర్ మేనేజర్ సైదులును ఇందులో రాయలేని విధంగా బూతులు తిట్టాడని, తదుపరి మూడు గంటలకు ఇచ్చారని, మూడున్నరకు కొంత ఎవిడెన్స్ చెప్పాక సడన్గా వెళ్లిపోయాడని, అదే రోజు సాయంత్రం 6 గంటలకు తిరిగి హాస్పిటల్ కి వచ్చి అర్ధ గంట తర్వాత ఎవిడెన్స్ ఇస్తానని కంప్లీట్ చేస్తానని చెప్పేసి చీఫ్ ఎగ్జామినేషన్, క్రాస్ ఎగ్జామినేషన్ కంప్లీట్ చేయకుండా ఎనిమిది గంటల 20 నిమిషాలకు చెప్పకుండా వెళ్ళిపోయాడు. కోర్టు ఆర్డర్ ప్రకారం కోర్టు కమిషనర్ ఎవిడెన్స్ రికార్డు చేయకుండానే తొమ్మిది గంటల వరకు వెయిట్ చేసి తిరిగి వచ్చి కోర్టులో డాక్టర్ యొక్క చర్యలను వివరిస్తూ రిపోర్టు ఫైల్ చేశాడు కోర్టు వారు అట్టి డాక్టర్ను స్వయంగా ఈ నెల 17 న 10–30 కి హాజరుకావాలని డాక్టర్ పై ఎందుకు చర్య తీసుకోకూడదో తెలపాలని,షోకాజ్ నోటీసు పంపించారు.

## డిగ్రీ కళాశాలలో అతిథి లెక్చరర్ పోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం



**భద్రాచలం, ఆగస్టు 2( మనం న్యూస్ ) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం అతిథి అధ్యాపకుల నియామకం కొరకు ,24 జూలై తేదీన ఇవ్వబడిన అతిథి ఆధ్యాపకుల నియామకము ప్రకటనను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము ఉత్తరుల ప్రకారము రద్దు చేయడం జరిగింది. 2023-24 విద్యా సంవత్సరమునకు అతిథి అధ్యాపకుల నియామకము కొరకు, కేటాయించబడిన కంప్యూటర్ అప్లికేషన్స్, ఖాళీలు ఏర్పడిన ఎకనామిక్స్, ఇంగ్లీష్,జువాలజీ సబ్జెక్టులలో అతిథి అధ్యాపకుల నియామకము కొరకు పత్రికా ప్రకటన ఇవ్వనైనది. ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు మూడవ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయగలరు. విద్యార్హతలు సంబంధిత సబ్జెక్టులలో 55 శాతం మార్కులు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు పొంది ఉండాలి. నెట్ /సెట్, పీహెచ్డీ గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. దీనికి సంబంధించిన ఇంటర్వ్యూ, డెమో క్లాసు ఆగస్టు 4వ తేదీ న ఉదయం 10 గంటలనుండి కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడును.అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. పూర్తి వివరాలకు కళాశాల కార్యాలయంలో సంప్రదించగలరు.

## బండారు చంద్రరావు (బిసిఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్రెడ్స్ పంపిణీ



**భద్రాచలం, ఆగస్టు 2( మనం న్యూస్) :** భద్రాచలం పట్టణంలో గోళ్ళగట్ట రోడ్ లో నిర్వహిస్తున్న కారుణ్య చైల్ కేర్ సెంటర్ లో ఉంటున్న 45 మంది విద్యార్థినీ విద్యార్థులకు బ్రెడస్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ రాష్ట్ర నిర్వాహకులు మచ్చా వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులకు బ్రైడ్స్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రస్ట్ చేస్తున్న సేవలు వివరించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు గడ్డం స్వామి సున్నం గంగా జి లక్ష్మీకాంత్ జిరామరాజు సంస్థ నిర్వాహకులు ఏ సునీల్ తదితరులు పాల్గొన్నారు..

## డిఎస్పి, సిఐలను సన్మానించిన బిజెపి నాయకులు



**బూర్గంపహాడ్, ఆగస్టు 2 (మనం న్యూస్):** పాల్వంచ డిఎస్పి ఆఫీసులో డిఎస్పి వెంకటేష్ పాల్వంచ సీఐ ఆఫీసులో సీఐ అనిల్ కుమార్ ని బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బూర్గంపహాడ్ మండలంలో గోదావరి వరదల సమయంలో రాత్రనక పగలనక కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఒక్క ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను అప్రమత్తం చేసి ముందస్తు చర్యల్లో భాగంగా పునరావస కేం కేంద్రాలకి తరలించి మత్స్య కారులను చేపల వేటకు వెళ్ల కుండ తగు జాగ్రత్తలు తీసుకోని వాహన దారులకు సలహాలు సూచనలు ఇస్తూ ఎవరికి ఏ ఇబ్బంది కలగకుండా వారి సేవలందించినందుకు డీఎస్పీ సిఐ లని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకట్ రెడ్డి, బంజరసర్పంచ్ దివ్యశ్రీ ,జిల్లా నాయకులు భూక్య సీతారాం నాయక్ పాల్గొన్నారు.

## వైన్ షాపులను బెల్ట్ షాపులను రద్దు చేయాలి



**బూర్గంపహాడ్, ఆగస్టు 2 (మనం న్యూస్):** భద్రాద్రి జిల్లా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ బి.వి రాజు,జిల్లా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ ఆదేశాల మేరకు బూర్గంపహడ్ మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతిలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొన్న దిశ కమిటీ సభ్యులు గ్రామ పంచాయతి పరిధిలో బెల్టుషాపులు,వైన్ షాపులు నిర్మూలించడమే మా ఎజెండా అని దీనికి ఎవరు సహకరించవద్దు అని వారు ఈ కార్యక్రమంలో ముక్త కంఠంతో కండించారు.ఈ కార్యక్రమంలో పలు అధికారులు,పలు పార్టీల నాయకులు మరియు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కందుల సుజాత,పినపాక నియోజకవర్గం జాయింట్ సెక్రెటరీ ముదిగొండ వరలక్ష్మి,అధికార ప్రతినిధి హలావత్ శారద,మంగ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు మానాల వారి ఆర్థిక సాయం..

### రెండు లక్షల విలువ గల సామాగ్రి అందజేత.



**గుండాల, ఆగస్టు 2 (మనం న్యూస్):** గుండాల మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుండాల మండలంలోని నరసాపురం, సాయనపల్లి గ్రామంలో నిరుపేదలైన ఆదివాసీల ఇల్లు వాగులో కొట్టుకపోయి కనుమరుగయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న మానాల బ్రదర్స్, మానాల వెంకన్న, నారాయణ మూర్తి, వీరన్న, ప్రభాకర్ వీరితో పాటు ఇల్లందు పట్టణానికి చెందిన పెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యాంసుందర్ బుధవారం నరసాపురం, సాయనపల్లి ఊర్లలోని వరద బాధితులకు రెండు లక్షల విలువ గల సామాగ్రి అందించారు. అందులో ఇళ్లకు సరిపడా రేకులు, ఎరువులు, వంట సామాగ్రి నిత్యవసర వస్తువులు ఐదు నెలలకు సరిపడా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వరదల్లో కొట్టకపోయిన ఇల్లు ఆ ఆదివాసులు పడుతున్న బాధలను చూస్తే కన్నీరు వచ్చిందన్నారు. ఇందులో భాగంగానే మానాల వెంకన్న అల్లుడు నరసింహారావు కుమార్తె నాగ సుధా, అల్లుడి తమ్ముడు సతీష్ రేకులు, రాడ్లు, సిమెంట్ అందించడంతో ఆ ఆదివాసీలు ఆపద కాలంలో ఆశగా ఉండి ఆదుకున్న దేవుళ్ళు మీరేనని బోరున విలిపించారు. అధైర్య పడకండి అండగా ఉంటూ అంచలంచెలుగా మీ సమస్యలు తీరడానికి కృషి చేస్తామని ప్రముఖ వ్యాపారవేత్త మానాల వెంకటేశ్వర్లు ఆదివాసీలకు హామీ ఇచ్చారు.



## తల్లిపాల ప్రాముఖ్యత అందరూ తెలుసుకోవాలి

### అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి

**ఆళ్లపల్లి, ఆగస్టు 2 (మనం న్యూస్):** మండల పరిధిలోని రామంజి గూడెం గ్రామపంచాయతీ ఇప్పనపల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడి నిర్వహించారు. ఈ వార్తలలో అంగన్వాడి సూపర్వైజర్ కే విజయ కుమారి పాల్గొని ఆమె మాట్లాడుతూ తల్లిపాల వల్ల ఎంతో దృఢంగా తయారవుతారని ఎటువంటి సైడ్ ఎఫెకట్స్ పిల్లలపై ప్రభావం చూపవని ప్రతి ఒక్కరూ పిల్లలకు డబ్బా పాలు వాడకుండా తల్లిపాల కు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా ఆమె గర్భిణీ మహిళలకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముగ్గురు గర్భిణీ స్త్రీలకు ఎర్లీ రిజిస్ట్రేషన్ శ్రీమంతాలు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ వార్తలను ఆగస్టు 01 నుంచి 07 వరకు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని ఈ సందర్భంగా ఆమె అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ ఏ. నరసింహారావు, ఎం. సుజాత, కే.కళావతి, యూ. సుజాత జి .భారతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభను రద్దు చేయాలి

**బూర్గంపహాడ్, ఆగస్టు 2 (మనం న్యూస్):** సారపాక గ్రామపంచాయతీలో మద్యం దుకాణాల అనుమతి కోసం జరిగిన గ్రామసభలో స్థానిక గిరిజనులకు సరైన సమాచారం ఇవ్వకుండా గ్రామసభ నిర్వహించారని గ్వార్ బాయ్ ట్రైబల్ సేవా సంఘం అధ్యక్షులు గుగులోత్ రాంబాబు అన్నారు. ఇంత పెద్ద గ్రామపంచాయతీ లో కేవలం నలుగురు గిరిజనులు మాత్రమే ఈ గ్రామ సభలో పాల్గొనడం విడ్డూరం . కాబట్టి ఈ గ్రామ సభను రద్దు చేసి మరల గ్రామసభ ఏర్పాటు చేయాలని. అదే ప్రకారం మద్యం దుకాణాల అనుమతి తీర్మానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు గ్రామ గిరిజన యువకులు పంచాయతీ ఈవో గారికి రాతపూర్వకంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు భుక్య కృష్ణ , భుక్య సురేష్ , భుక్య చిరంజీవి,జరుపలా రాము, సఫిర్, నునవత్ శ్రీను పాల్గొన్నారు.





## శ్రీ చైతన్య విద్యార్థులకు జాతీయ స్థాయిలో మొదటి బహుమతి..

**భద్రాచలం ఆగస్టు 2( మనం న్యూస్) :** భద్రాచలం చర్ల రోడ్డు నందు గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టులో జాతీయస్థాయిలో మొదటి బహుమతి సాధించారు. పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను షీల్డులు, గోల్ట్ మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. జాతీయస్థాయిలో బహుమతి సాధించడం అనేది గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధు, హైస్కూల్ డీన్ వెంకట కృష్ణ, సీఇంచార్జ్ నాసా ఇంచార్జ్ కృష్ణ ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. ఈ విజయాన్ని సాధించిన సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీయం చేతన్, ఆర్ ఐ జయప్రకాష్, కో ఆర్డినేటర్ వెంకట్ విజయం సాధించిన విద్యార్థులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.



## ఏడుళ్ల బయ్యారం సిఐగా కాగితోజు శివప్రసాద్

**పినపాక, ఆగష్టు 02(మనం న్యూస్ ) :** ఏడూళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కాగితోజు శివ ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏడూళ్ళ బయ్యారం ఎస్ ఐ పఠాన్ నాగుల్ మీరా ఖాన్ నూతన సీఐ శివ ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. పినపాక , కరకగుడెం మండలాల సర్కిల్ పరిధిలో ఏడూళ్ళ బయ్యారం , కరకగుడెం పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. నూతన సీఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో పినపాక కరకగూడెం మండలాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అసాంఘిక శక్తులు, అపరిచిత వ్యక్తులు తారసపడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సంఘవిద్రోహ శక్తులకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా యువత మద్యానికి, వ్యసనాలకు, జూదానికి దూరంగా ఉండాలని సూచించారు. ఎస్ఐ పఠాన్ నాగుల్ మీరా ఖాన్,పాల్గొన్నారు.

## వలస ఆదివాసి గ్రామంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు

**పినపాక, ఆగష్టు 02(మనం న్యూస్) :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని పినపాక పీహెచ్సీ వైద్యురాలు దుర్గా భవాని సూచించారు. బుధవారం పినపాక పీహెచ్సీ ఆద్వర్యంలో చింతలపాడు మారుమూల వలస ఆదివాసీ గిరిజన గ్రామం లో డాక్టర్ సింధుజ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 2 కి.మీ దూరం నడుచుకుంటూ వెళ్లి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ గిరిజనులను పరిక్షించి మందులు ఆందజేశారు. అనారోగ్యా నికి గురయితే దగ్గరలోని ఆశా, ఏఎన్ఎం, హెచ్ఏల వద్ద పరీక్షలు చేయించుకోవాలని, వారి సూచనలు మేరకు వైధ్యులను సంప్రదించాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ సుగుణ దేవి, హెచ్ఏ ప్రవీణ్, ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్ధులకు పుస్తకాల పంపిణీ

**మణుగూరు ఆగస్టు 2 (మనం న్యూస్):** అశోక్ నగర్ లోని మండల ప్రాథమిక స్కూల్ లో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ , పెన్సిల్, బిస్కెట్ ప్యాకెట్ లు మణుగూరు వాసవి క్లబ్, వనిత వైభవం క్లబ్ ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి తల్లిదద్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఏజన్సీ ఏరియా అయినప్పటికీ మన మణుగూరులో అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో చక్కని విద్య అందడంతో పాటు మంచి ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. శ్రద్ధగా చదువుకునే విద్యార్థులకు తమ సహకారం ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రములో డిస్ట్రిక్ట్ కేసీజీఎఫ్ ఇంఛార్జి బండారు నరసింహరావు, జోన్ చైర్మన్ కేసీజీఎఫ్ దింటకుర్తి బ్రహ్మయ్య, వాసవి క్లబ్ ప్రెసిడెంట్, కేసీజీఎఫ్ చిట్లురి శేషు కుమార్ , సముద్రాల కృష్ణ మూర్తి, వనితా వైభవం సెక్రటరీ కేసీజీఎఫ్ స్వర్ణలత, ట్రెజరీ బండారు మానస ప్రాథమిక స్కూల్ హీడ్ మాస్టర్ కిషోర్, సిబ్బంది విద్యార్థులు, వాసవియన్స్ అందరూ పాల్గొని విజయవంతం చేశారు.



## జిల్లా జడ్జి పాటిల్ వసంత్‌ను కలిసిన ఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 2 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ వినీత్ జి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ఎంపీడీవో కి ఇల్లందు కాంగ్రెస్ నాయకుల వినతి

**ఇల్లందు, ఆగస్టు 02 (మనం న్యూస్):** ఇల్లందు మండలంలో గత 29 రోజులుగా గ్రామ పంచాయితి కార్మికులు వేతనాలు పెంచాలని,రెగ్యులైజ్ చేయాలని కోరుతూ చేస్తున్న నిరవధిక సమ్మెకు పంచాయితి రాజ్ పరిషత్ పరిషత్ తరుపున సంఘిభావం తెలిపి,తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని ఎంపిడిఓకు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, ఇల్లందు నియోజకవర్గ పంచాయితి రాజ్ పరిషత్, చైర్మెన్ ఇబ్రహిం వినతిపత్రం అందచేశారు. ఈకార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు ఎం ఏ జలిల్,ఇల్లందు టౌన్,మండల పార్టీ అధ్యక్షులు దోడ్డా డానియల్,పులి సైదులు,కాయం రమేష్ తదితరులు పాల్గోన్నారు.






## ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరికలు

**ఇల్లందు, ఆగస్టు 02 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ పరిధలోని ఇల్లందు మండలం ముత్తారపు కట్టా, శాంతినగర్, గ్రామపంచాయతీ లో ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ సమక్షంలో బుధవారం ఇల్లందు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు కుటుంబాల వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ ఎన్.డి నుంచి సుమారు 80 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు..పార్టీలోకి చేరిన వారికి ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయ అన్నారు, జాతీయ రాజకీయాల్లోకి బిఆర్ఎస్ తప్పక రాణిస్తుంది అన్నారు, భవిష్యత్తులో దేశ్ కి నేత సీఎం కేసీఆర్ కావడం ఖాయమని అన్నారు.కార్యకర్తల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు, ప్రజల ఆశీస్సులతో సీఎంగా బాధ్యతలు చేపట్టి అనతి కాలంలోనే తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలిపారు అన్నారు.అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోతూ అభివృద్ధిలో సీఎం కేసీఆర్. నేతృత్వంలో దూసుకుపోతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని సంక్షేమ పథకాల అమలులో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని అన్నారు.ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని మోసపూరిత నాయకుల మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు, పక్ష నాయకులు ప్రభుత్వ పథకాలు సంక్షేమం చూసి తట్టుకోలేక పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు.. అని విమర్శించారు కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ వివిధ స్థాయి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.





## దివ్యాంగులకు అన్ని విధాల చేయూతను అందించాలి

### –సతీష్ గుండపునేని

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 2 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లాగా ఏర్పడిన తర్వాత నియమితులైన మొదటి మహిళా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఐఏఎస్ ను బుధవారం టివిపిఎస్ సభ్యులు కలెక్టర్ (ఐడిఓసి )కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘ(టి వి పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపునేని మాట్లాడుతూ, దివ్యాంగులకు అన్ని విధాలుగా చేయూతని అందించాలని కొంచెం ప్రోత్సహిస్తే వారు అన్ని రంగాల్లో రాణిస్తారని, విభిన్న ప్రతిభావంతులై సమాజానికి వారు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా సుమారు 25 వేల మంది దివ్యాంగులు ఉన్నారని, అనేకమంది దివ్యాంగులు మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉండటంవల్ల వారికి ప్రభుత్వం నుండి కల్పిస్తున్న సౌకర్యాలు వారి హక్కులను ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వారిని చైతన్య పరచడంతో పాటు అనేక సామాజిక కార్యక్రమాల్లో దివ్యాంగులను సైతం పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, 2018 ఎన్నికలలో జిల్లా వ్యాప్తంగా సుమారు 88% శాతం దివ్యాంగులు వారి ఓటు హక్కును ఉపయోగించుకొని అన్ని జిల్లాలకు ఆదర్శంగా నిలిచారని. దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు కచ్చితంగా దివ్యాంగులకి అందేలా చర్యలు తీసుకోవాలని , దివ్యాంగ సంక్షేమ పథకాలను అడ్డదారులలో ఇతరులకు ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ తప్పకుండా దివ్యాంగులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ మేడి ప్రవీణ్, వీజేఏసీ జిల్లా కన్వీనర్, కాటి నాగేశ్వరరావు, కళాబాబు రెడ్డి, గట్ల రమేష్, సున్నం కరుణాకర్, సుధాకర్, మౌలానా కోటి తదితరులు పాల్గొన్నారు



## అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి :పిడిఎస్‌యు

**ఇల్లందు, ఆగష్టు 2(మనం న్యూస్):** ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి భూక్యా శ్యామ్ ఇర్ప రాజేష్ ఎంఎల్ఏ హరిప్రియ నాయక్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనేక సంవత్సరాలుగా హిస్టరీ తోపాటు సివిక్స్ సబ్జెక్టును ఒకే అధ్యాపకుడు రెండు సబ్జెక్టులను బోధిస్తున్నారు,రాష్ట్ర వ్యాప్తంగా 406 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో 24 కళాశాలలో మాత్రమే ఒకే అధ్యాపకుడు రెండు సబ్జెక్టులు బోదిస్తున్నారు.ఈ కళాశాలలో ఎక్కువ వెనుక బడిన, అణగారిన వర్గాల విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.గత 50 సంవత్సరాల నుండి సివిక్స్ అధ్యాపకులు లేకపోవడంతో హిస్టరీ అధ్యాపకులె సివిక్స్ బోధించడం వలన విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. వారికి నాణ్యమైన విద్య అందాలంటే హిస్టరీ,సివిక్స్ సబ్జెకట్స్ ను వేరు వేరు అధ్యాపకులు భోదించాలి.ఈ విధానము ప్రస్తుతం కేవలం 24 కళాశాలలోనే ఉన్నది.ఈ సమస్య పరిష్కారం కావాలంటే కొన్ని కళాశాలలో విద్యార్థులు సంఖ్య తగ్గటం వల్ల మంజూరై ఖాళీగా ఉన్న అదనపు పోస్టులను ప్లస్ పోస్ట్ కు మార్చడం వల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా అదనపు భారము ఉండదు.కావున మా విన్నపమును పరిశీలించి విద్యార్థులకు, అధ్యాపకులకు సరైన న్యాయం చేయగలరని అలాగే నిరుద్యోగులకు టెట్ నోటిఫికేషన్ తో పాటుగా డి ఎస్ సి నోటిఫికేషన్ వచ్చే విధంగా చేయాలని కొరాడం జరిగింది.



## అభివృద్ధిని చూసే చేరికలు
### – డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**మరిపెడ, ఆగస్టు 02(మనం న్యూస్):** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ లోకి పలు పార్టీల వారు చేరుతున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బుధవారం దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన పలు కుటుంబాలు బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీ నుంచి మరిపెడ మండలంలోని యల్లంపేట గ్రామంలో బీఆర్ఎస్ లోకి చేరారు. వారికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, ప్రతి కార్యకర్త పార్టీ గెలుపునకు అహర్నిషలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ డిపోలో సంబరాలు
### సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మంత్రి



**మహబూబాబాద్, ఆగస్టు 02 (మనం న్యూస్) :** మహబూబాబాద్ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ కార్మికుల తో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్ బుధవారం సంబరాలు జరిపారు. తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వ శాఖలో విలీనం చేయాలనే కేబినెట్ నిర్ణయాన్ని హర్షిస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నష్టాలు చవి చూసి ప్రైవేట్ అయ్యే స్థితిలోకి నెట్టబడిన ఆర్టీసీని సీఎంకేసీఆర్ స్వరాష్ట్రంలో, లాభాల బాట పట్టించారన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినందుకు ఉద్యోగులతో కలిసి సీఎం కేసీఆర్ గారికి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మంత్రి కృతజ్ఞతలు తెలియజేసారు. ఆర్టీసీ డిపోలో బుధవారం ఉద్యోగులు, కార్మికులతో కలసి మంత్రి సత్యవతి రాథోడ్ తో స్వీట్స్ తినిపించుకుని సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందు, డిపో మేనేజర్, విజయ్ ఆర్టీసీ కార్మికులు, మరియు బీ ఆర్ఎస్ నాయకులు గుగులోత్ శ్రీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ పరిధిలోని అభివృద్ధి పనులకు ముందస్తు అనుమతులు పొందాలి : కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, ఆగస్టు 2(మనం ప్రతినిధి):** అటవీ శాఖ పరిధిలో చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి ముందస్తు అనుమతి తప్పక పొందాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.బుధవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో అటవీశాఖ అనుమతులపై జిల్లా అడవి శాఖ అధికారి రవి కిరణ్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న ప్రతీ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు అటవీ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని తెలియజేశారు.గిరిజన సంక్షేమం రోడ్లు భవనాలు పంచాయతీరాజ్, విద్యుత్తు గ్రామీణ అభివృద్ధి (హరితహారం) నీటిపారుదల ఫిషరీస్ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను అటవీ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో చేపట్టాలన్నారు. పనులలో జాప్యం తగదని నిధుల కొరత లేనందున పనులు వేగవంతంగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ సన్యాసయ్య ఎఫ్డిఓ కృష్ణమాచారి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి హేమలత పంచాయతీరాజ్ అధికారి సురేష్ విద్యుత్ శాఖ అధికారి నరేష్ రోడ్లు భవనాలు అధికారి రాజేందర్ మత్స్యశాఖ అధికారి నాగమణి అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగమ్మకు పదవి విరమణ సన్మానం



**గార్ల, ఆగస్టు 02(మనం న్యూస్):** గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికురాలిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన వల్లపుదాసు నాగమ్మను గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ఆద్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. బుధవారంనాడు స్థానిక ఫిల్టర్ బెడ్ వద్ద ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మామ సభలో సర్పంచ్ బన్సిలాల్ మాట్లాడుతూ నాగమ్మ సేవల మరవలేనివని నాగమ్మ లాంటి చిత్తశుద్ధి గల పారిశుధ్య కార్మికురాలి నిలిచిపోవడం గ్రామ పంచాయతీకి తీరనిలోటని ఆమే శేష జీవితం ఆనందగా క్షేమంగా సాగాలని ఆ భగవంతుని మనసార కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన నాగమ్మను గ్రామ పంచాయతీ సిబ్బంది పురప్రముఖులు పుష్పగుచ్ఛాలతో శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరరావు, ఈఓ కుమారస్వామి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, నాగమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వరద నష్టం పనులు చేపట్టేందుకు 500 కోట్లు మంజూరు...
### మంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్, ఆగస్టు 2(మనం ప్రతినిధి):** రాష్ట్రమంతటా జూలై నెలాఖరులో కురిసిన భారీ వర్షాల వరదలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు 500 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు.బుధవారం ఐ డి ఓ సి లోని స్టేట్ చాంబర్లో భారీ వర్షాలతో సంభవించిన వరదలకు జరిగిన నష్టాన్ని సరి చేసుకునేందుకు చేపట్టవలసిన పనులను జిల్లా కలెక్టర్ శశాంక జడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి జిల్లా అధికారులతో కలిసి మంత్రి సమీక్షించారు.భారీ వర్షాల వల్ల సంభవించిన వరద ఊహించరానిదని గతంలో 1989 లో సంభవించినట్లు గుర్తు చేశారు. వరద నష్టం పై అధికారులు రెండు రోజులు గడువు తీసుకొని క్షేత్రస్థాయిలో పర్యటించి తాత్కాలిక, శాశ్వత పనులు చేపట్టేందుకు రెండు రకాల నివేదికలను అందజేయాలన్నారు.మిషన్ కాకతీయ తో చెరువులు పటిష్ట పరచడం వలన నష్టం తగ్గిందన్నారు. ప్రధానంగా రైతాంగం పై అధికారులు దృష్టి పెట్టాలని ఇసుకమేటలను తొలగించాలని ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు రైతులకు అధికారులు సహకరించాలన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు చెరువు శిఖములలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వరాదన్నారు.మేడారంలో విద్యార్థులను రక్షించిన పాయం మీనయ్య జిల్లాలో తెగువ సాహసం చూపిన విద్యుత్తు సిబ్బంది గట్టు యుగంధర్ బానోతు శ్రీకాంత్ లను తప్పకుండా సన్మానించడం జరుగుతుందన్నారు.మల్యాల లో ఉద్యాన కళాశాల ఏర్పాటు చేసేందుకు అనుమతి లభించిందని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి సభాముఖంగా అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో 12 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న గిరిజన సంక్షేమ గురుకులం భవనం ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, అదేవిధంగా భవన నిర్మాణానికి కూడా నేడు ఉత్తర్వులు వచ్చాయని ఇప్పటికే స్థల నిర్మాణం కూడా చేపట్టడం జరిగిందన్నారు. రెండు బ్లాకులుగా నిర్మిస్తామన్నారు ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య నందించేందుకుగాను ఈ గురుకులంలో విద్యార్థినులకు సకల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మహబూబాబాద్ జిల్లా కేజీ టు పీజీ విద్యకు హబ్ గా ఏర్పడిందన్నారు. మానుకోట ను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి : కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, ఆగస్టు 2 (మనం ప్రతినిధి):** పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అఖిలపక్ష పార్టీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు.బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో ఓటర్ల జాబితా కనుగుణంగా చేపడుతున్న పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మహబూబాబాద్ నియోజకవర్గంలో 275 డోర్నకల్ నియోజక వర్గంలో 256 మొత్తంగా 531 ఉన్నాయన్నారు. అలాగే పాక్షిక నియోజకవర్గం లైన పాలకుర్తి కి చెందిన పెద్ద వంగర తొర్రూరు ములుగు నియోజకవర్గానికి చెందిన కొత్తగూడా గంగారం ఇల్లందు నియోజకవర్గానికి చెందిన గార్ల బయ్యారం మండలాలకు సంబంధించి 233 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని మొత్తంగా జిల్లాలో 764 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు వివరించారు.పోలింగ్ కేంద్రాలపై నాలుగు రకాల అంశాలను పరిగణన లోకి తీసుకున్నామని పోలింగ్ కేంద్రంలలో తరలింపు, మార్పులు, కొత్తవి, రెండుగా విభజించిన పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలను 3వ తేదీ లోగా తెలపాలన్నారు.గతంలో గ్రామపంచాయతీ ఇళ్లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల లోకి తరలించినట్లు తెలియజేశారు. అదేవిధంగా ప్రైవేటు భవనాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదన్నారు. అదేవిధంగా మొదటి అంతస్తులో కూడా పోలింగ్ కేంద్రాలు ఉండవన్నారు.ఆగస్టు 21వ తేదీన ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తున్నందున ముసాయిదా పై తమ అభిప్రాయాలను అందజేయాలన్నారు.పోలింగ్ కేంద్రాల వారీగా అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు నియమించుకున్న వారి వివరాల నివేదిక అధికారులకు అందజేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం 2 కిలోమీటర్ల పరిధిలోనే ఉండాలన్నది ప్రభుత్వ నిబంధన అని అందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది అన్నారు అనంతరం మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు వారి పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల మార్పులు చేర్పులను ప్రజా ప్రతినిధులకు వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు అలివేలు రవీంద్రనాథ్ అఖిలపక్ష ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ మార్నేని వెంకన్న గద్దె రవి కాంగ్రెస్ పార్టీ ఎస్ నాయుడు బీజేపీ పార్టీ గోటేటి లక్ష్మీనరసింహారావు ఎలక్షన్ విభాగం అధికారులు అనురాధ బాయి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## జనబంధు బిరుదు ప్రదానోత్సవం
### కార్యక్రమానికి బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు



**పెద్దవంగర, ఆగస్టు 2, (మనం న్యూస్)**,ఆదుకునే ఆపద్బాంధవుడు, మట్టిలో పుట్టిన మహ నాయకుడుకి జనబంధు బిరుదు ప్రధానోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బయలుదేరారు, బుధవారం రోజున పెద్దవంగర మండల కేంద్రం నుండి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో శాంతి కృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు జనబంధు బిరుదు ప్రదానం చేస్తున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు మండల నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు, ఈ సందర్భంగా ఈదురు ఐలయ్య మాట్లాడుతూ పేదల పెన్నిధి, కనిపించే కరుణామయుడు, ప్రజలందరి అభివృద్దే తన అభివృద్ధిగా భావించే అభివృద్ధి ప్రదాత, జనమే మనం, మనమే జనంగా భావించే నేతకు జనబంధు బిరుదు రావడం ఎంతో హర్షించదగ్గ విషయమని హర్షించారు, ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, తొర్రూర్ మాజీ ఏఎంసి చైర్మన్ సోమనరసింహారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ఎస్ఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, నాయకులు శ్రీరామ్ సుధీర్, జ్ఞానేశ్వర చారి, పాకనాటి ఉపేందర్ రెడ్డి, పటేల్ నాయక్, జాటోత్ సోమన్న, రాసాల సమ్మయ్య, కాసాని హరీష్, చంద్రశేఖర్, భూక్య పాండు, నిమ్మల శ్రీనివాస్, అనుదీప్, ఎరసాని సమ్మయ్య, గిరగాన్ రవి తదితరులు పాల్గొన్నారు.